
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 30.0 । కనిష్ఠం : 17.0
ANDHRAJYOTHY 5
నాగర్‌కర్నూల్
జిల్లా వార్తలు
శుక్రవారం 14 నవంబరు 2025



కురుమూర్తి స్వామి సన్నిధిలో సీఎం సోదరుడు



స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి

6

నల్లమలను చూసొద్దాం

- టైగర్ సఫారీపై పెరుగుతున్న క్రేజ్
- ఏటా పెరుగుతున్న పర్యాటకుల సంఖ్య
- విదేశాల నుంచి కూడా వస్తున్న సందర్శకులు
- అటవీశాఖకు పెరుగుతున్న ఆదాయం

నాగర్‌కర్నూల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నల్లమల అటవీ ప్రాంతం సహజసిద్ధమైన అందాలు, ప్రకృతి రమణీయ దృశ్యాలు, జలపాతాలకు పెట్టింది పేరు. వందల సంవత్సరాల ఆదిమ జాతికి ఈ ప్రాంతం పుట్టినిల్లు. విప్లవ ఉద్యమాల ప్రభావం, అటవీ శాఖ తీవ్రమైన ఆంక్షల నేపథ్యంలో కుంటుపడిన పర్యాటక రంగం తిరిగి పుంజుకుంటోంది. అటవీశాఖకు ఆదాయం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరిగాయి.

20 వేల మంది పర్యాటకులు

నాగర్‌కర్నూల్ జిల్లాలో దాదాపు 2.75లక్షల హెక్టార్లలో విస్తరించిన నల్లమల అటవీ ప్రాంతాన్ని సందర్శించేందుకు వచ్చే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. అటవీ పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వన్యప్రాణుల సంఖ్య పెరుగుతోంది. టైగర్ సఫారీని 2020-21లో 5,321 మంది సందర్శించగా, అటవీ శాఖకు రూ. 9.12 లక్షల ఆదాయం సమకూరింది. 2021-22లో 1,362 సఫారీ ట్రిప్పుల్లో 9,534 మంది పర్యాటకులు నల్లమల అందాలను వీక్షించారు. తద్వారా రూ. 1.14లక్షల ఆదాయం వచ్చింది. 2022-2023లో 1,362 మంది పర్యాటకులు నల్లమలలో పర్యటించగా, రూ. 2.72 లక్షలు, 2023-24లో రూ. 6.38 లక్షలు, 2024-25లో 20,195 మంది పర్యటించగా, రూ. 7.21 లక్షల ఆదాయం సమకూరింది. నల్లమల అటవీ ప్రాంతంలోని వాతావరణ పరిస్థితులు ఇతర రాష్ట్రాల వారినే కాకుండా విదేశీయులను కూడా ఆకర్షిస్తోంది. గత ఏడాది దాదాపు 22 మంది స్విట్జర్లాండ్, న్యూజిలాండ్‌కు చెందిన వారు, అమెరికాలో నివసించే ప్రవాస భారతీయులు కూడా నల్లమలను సందర్శించారు.



నల్లమలలో సాగుతున్న టైగర్ సఫారీ టూర్

దాదాపు 80 కిలోమీటర్ల దూరం అడవిలో ప్రయాణించి ఆనందించారు. అలాగే ఉమామహేశ్వరం, లొద్దిమల్లయ్య, బౌరాపూర్, మల్లెలతీర్థం తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తుండటంతో ఆదాయం క్రమంగా పెరుగుతోంది.

ప్యాకేజీని బట్టి చార్జి

నల్లమల సఫారీ టూర్‌కు ఏప్రిల్ నుంచి జూన్, అక్టోబరు నుంచి మార్చి నెలల్లో అవకాశం ఉంటుంది. జూలై నుంచి సెప్టెంబరు వరకు టూర్‌ను నిలిపివేస్తారు. జంగల్ సఫారీలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాగే ఈ ట్రిప్‌కు పర్యాటకుల నుంచి ప్యాకేజీని బట్టి చార్జీ చేస్తారు. ఆన్‌లైన్ ద్వారా ప్యాకేజీ బుక్ చేసుకుంటే రెండు రోజుల పర్యటన ఉంటుంది. మొదటి రోజు మన్ననూరు నుంచి ప్రారంభమై నల్లమల అడవిలో పర్యటన ఉంటుంది. రెండో రోజు ట్రెక్కింగ్ ఉంటుంది. రూ. 6 వేల నుంచి రూ. 9 వేల వరకు ప్యాకేజీలు ఉంటాయి. ఆఫ్‌లైన్ ద్వారా అయితే ఓ గంట సమయంలో పర్హాబాద్ చౌరస్తా నుంచి వ్యూ పాయింట్ వరకు తీసుకువెళ్లి చూపిస్తారు. ఆఫ్‌లైన్ వారికి రూ. 3 వేలు నుంచి రూ. 5 వేల వరకు ప్యాకేజీలు ఉంటాయి.

భళా 'బాలా'

- ప్రతిభావంతులు ఉమ్మడి జిల్లా బాలలు
- నృత్య, సంగీత, క్రీడా రంగాల్లో రాణింపు
- రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు
- నేడు జాతీయ బాలల దినోత్సవం



చిన్నారి జ్యోత్స్నసింహ నృత్యాభినయం

6

బాల్యానికి భరోసా

- ఆపరేషన్ ముస్కాన్‌తో బాలకార్మికులకు విముక్తి
- బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి

6



ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు చేస్తున్న అధికారులు (ఫైల్)

భూ సర్వే వేగవంతం చేయాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రాజీవ్ చౌరస్తా, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : భూసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ నీటి పారుదల ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గణప సముద్రం రిజర్వాయర్ కోసం పెండింగ్‌లో ఉన్న 197 ఎకరాలకు సంబంధించి ఎంజాయ్‌మెంట్ సర్వే ఈ నెల 30వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. కర్నే తండా లిఫ్టుకు సంబంధించి అవార్డు పూర్తయిన 28 ఎకరాలకు పరిహారం చెల్లించే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ సర్వేను నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కేశంపేట, దత్తాయిపల్లి, సవాయిగూడెం గ్రామాల పరిధిలో సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏడీ బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవొద్దు

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



జటప్రోలులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

పెంట్లవెల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : దళారులను నమ్మి మోసపోవొద్దని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులకు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా, పెంట్లవెల్లి మండలంలోని జటప్రోలు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. గోప్లాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర ఇస్తోందన్నారు. ఏ గ్రేడ్ రకం క్వింటాల్‌కు రూ. 2,389, సాధారణ రకం క్వింటాల్‌కు రూ. 2,369 మద్దతు ధర ప్రకటించిందన్నారు.

సన్నరకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తోందన్నారు. మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, నాయకులు రామన్‌గౌడ్, గోవింద గౌడ్, గోపాల్, భీంరెడ్డి, నాగిరెడ్డి, కేతూరి ధర్మతేజ, గురక ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రీడలతో వ్యక్తిత్వ వికాసం

- వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్



జిల్లాస్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతో వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని, ఓర్పు, నేర్పు, క్రమశిక్షణ అలవడుతాయని వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. చిట్యాల శివారులోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారిగా బాధ్యతలు నిర్వర్తించడం కేవలం విధి కాదు, ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం అన్నారు. నేరాల నియంత్రణలో సీసీఎస్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో వనపర్తి రూరల్ ఎస్ఐ జలంధర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

- నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్
- సీసీఐ కొనుగోలు కేంద్రం తనిఖీ

తెలకపల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలకపల్లి మండలంలోని చిన్నముద్దునూరులో ఉన్న వినాయక కాటన్ మిల్లును గురువారం ఆయన పరిశీలించారు. పత్తి కొనుగోలులో జాప్యం జరుగుతుండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తేమ శాతంలో కొంతమేర వెసులుబాటు ఇవ్వాలని రైతులు కోరారు.

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, కొనుగోలు సమయం పెంచాలని విజ్ఞప్తి చేశారు.

అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి, స్లాట్ బుకింగ్ ఉన్న రోజు కొనుగోలు పూర్తి చేయాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. అవసరమైతే అదనంగా సిబ్బందిని నియమించుకోవాలని, సాయంత్రం 6 గంటల్లోగా కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తెలకపల్లి తహసీల్దార్ జాకీర్ అలీ, సీసీఐ అధికారి దీపక్, పవన్ తదితరులు ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

నల్లమలలో ప్రవేశానికి ఆంక్షలు

- ఒట్టిమాకులకుంట వద్ద చెక్‌పోస్టు
- భూహక్కు పత్రాలు ఉన్న వారికే అనుమతి
- ఎఫ్‌డీవో చంద్రశేఖర్ వెల్లడి

కొల్లాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టు పరిధిలోని కొల్లాపూర్ రేంజ్ పరిధిలోకి వెళ్లేందుకు అటవీ శాఖ ఆంక్షలు విధించింది. ఆర్‌ఎఫ్‌ఆర్ భూమి హక్కు పత్రాలు ఉన్న వారికి అనుమతి ఉంటుందని నాగర్‌కర్నూల్ అటవీ శాఖ ఎఫ్‌డీవో చంద్రశేఖర్ వెల్లడించారు. కొల్లాపూర్ పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముక్కిడిగుండం, జిల్దార్‌తిప్పా చెరువు, ఒట్టిమాకులకుంట, మొలచింతలపల్లి, నార్లాపూర్ శివారులో అటవీ శాఖకు సంబంధించిన దాదాపు 800 ఎకరాల భూమి అన్యాక్రాంతానికి గురైందన్నారు. అటవీ భూములను పరిరక్షించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒట్టిమాకులకుంట వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్‌ఎఫ్‌ఆర్ హక్కు పత్రాలు ఉన్న వారికే చెక్‌పోస్టు దాటేందుకు అనుమతి ఉంటుందన్నారు.

ఒట్టిమాకుల కుంట శివారులో అన్యాక్రాంతమైన 15 ఎకరాల్లో దాదాపు 2 వేల మొక్కలు నాటామని తెలిపారు. అటవీ శాఖ అధికారులపై దాడి చేసిన పది మందిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. వారు కూడా అధికారులపై ఫిర్యాదు చేశారని తెలిపారు. సమావేశంలో సెక్షన్ అధికారి ఎండీ ముజీబ్ ఘోరి తదితరులు పాల్గొన్నారు.



నల్లమలలో నార్లాపూర్ పరిధిలోని ఒట్టిమాకుల కుంట వద్ద అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు

అక్రమ పట్టాలు రద్దు చేయాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహా

6

ఫామ్ లైవ్	: 125.00
హోల్ సేల్	: 134.00
డ్రెస్డ్	: 213.00
స్కిన్ లెస్	: 243.00

చెన్నకేశవస్వామి ఆలయ హుండీ లెక్కింపు

- సమకూరిన రూ. 21.93లక్షలు
- 2.10 కిలోల వెండి

6

నట్టేట ముంచిన వానలు

- పూర్తిగా దెబ్బతిన్న పత్తి పంటలు
- ఎకరానికి 4 క్వింటాళ్లు దాటని దిగుబడి

ఎర్రవల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఎడతెరిపిలేని వానలు పత్తిపంట పూర్తిగా దెబ్బతీశాయి. ఎకరానికి రూ.40 వేలు ఖర్చు చేసి పత్తి సాగు చేస్తే, అందులో సగం కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండల పరిధిలో రైతులు దాదాపు 6 వేల ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెప్తున్నారు. విత్తనాలు వేసినప్పటి నుంచి పంట ఎదుగుతున్న దశ వరకు ఎడతెరిపి లేని వర్షాలు కురిశాయి. దీంతో పూత, కాయ దశలో ఉన్న పత్తి చేలకు భారీగా నష్టం వాటిల్లింది. సాధారణంగా ఎకరానికి 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. నల్లరేగడి భూముల్లో సగటున 10 నుంచి 13 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. కానీ ఈ సారి ఎకరానికి 2 నుంచి 4 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తోందని రైతులు చెప్తున్నారు. ఈ పరిస్థితుల్లో సాగు పెట్టుబడిలో కనీసం సగం కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీనికి తోడు పత్తితీతకు కూలీల కొరత ఇబ్బందిగా మారింది. కిలో పత్తిని తీసేందుకు గతంలో కూలీలకు కిలోకు రూ.10 నుంచి రూ. 12 వరకు ఇచ్చేవారు. ఈ ఏడాది వర్షాలు కురుస్తుండటంతో రైతులందరూ ఒకేసారి పత్తితీతకు సిద్ధమయ్యారు. దీంతో కూలీల కొరత ఏర్పడంలో కిలోకు రూ.18 నుంచి రూ. 20 వరకు డిమాండ్ చేస్తున్నారు.



వేముల గ్రామ శివారులో అధికవర్షాలతో పత్తిపంటలో నిలిచిన వర్షపు నీరు(ఫైల్)

భారీగా నష్టం



ఆరున్నర ఎకరాలు కౌలుకు వేసుకుని పత్తి సాగు చేశాను. ఎకరానికి రూ.21వేలు కౌలు చెల్లించాను. కానీ దిగుబడి మాత్రం ఎకరానికి 4 క్వింటాళ్లే వచ్చింది. మొత్తంగా రూ.2 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. పత్తి పంట దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- చింతకాయల ఈరన్న, గార్లపాడు

అధిక వర్షాలతో పంట నష్టం



ఆరు ఎకరాల్లో పత్తి సాగు చేశాను. అకాల వర్షాలతో పంట దెబ్బతిన్నది. ఎకరానికి 2 నుంచి 4 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి దెబ్బతిన్న పంటలను పరిశీలించి, నష్టాన్ని అంచనా వేయాలి. ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి.

- మాణిక్యరెడ్డి, వేముల

భళా 'బాలా'

- ప్రతిభావంతులు ఉమ్మడి జిల్లా బాలలు
- నృత్యం, సంగీతం, క్రీడా రంగాల్లో రాణింపు
- రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు
- నేడు జాతీయ బాలల దినోత్సవం



మహబూబ్‌నగర్ స్పోర్ట్స్/ గద్వాల అర్బన్/ గద్వాల సర్కిల్/ నాగర్‌కర్నూల్‌టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన బాల, బాలికలు క్రీడలు, సాంస్కృతిక, కళారంగాల్లో సత్తా చాటుతున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో బహుమతులు, పతకాలు అందుకుంటూ భళా బాలా అనిపించుకుంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా, హన్వాడ మండలంలోని రాంనాయక్ తండాకు చెందిన బాలిక శ్రీహిత ఆర్చరీలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించింది. గద్వాల పట్టణానికి చెందిన విద్యార్థిని వి.నందిని ఫుట్‌బాల్ క్రీడలో రాణించి జాతీయ క్యాంపునకు ఎంపికయ్యింది. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కొడావత్ స్వప్న అథ్లెటిక్స్‌లో స్వర్ణ, వెండి పతకాలను సాధించింది. నారాయణపేట జిల్లా, ధన్వాడకు చెందిన కె. గీత రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో రాణిస్తోంది. నారాయణపేట పట్టణానికి చెందిన విద్యార్థిని సువర్ణ సితార్ వాద్యంలో ఉత్తమ ప్రదర్శనలు ఇస్తోంది. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన జ్యోత్స్న శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనల్లో రాణిస్తూ ప్రశంసలు అందుకుంటోంది.

టీం ఇండియాలో స్థానమే లక్ష్యం

- ఫుట్‌బాల్ క్రీడాకారిణి నందిని



నందిని, ఫుట్‌బాల్ క్రీడాకారిణి

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థిని వి. నందిని టీంఇండియాలో స్థానం సంపాదించడమే తన లక్ష్యమని చెప్తోంది. ప్రస్తుతం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆమె వనపర్తిలో 2023 డిసెంబర్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-14 స్టేట్‌మీట్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యింది. 2024 జనవరిలో జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచిలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో, జూలైలో కల్వకుర్తిలో జరిగిన సబ్ జూనియర్ స్టేట్‌మీట్‌లో పాల్గొన్నది. ఈ ఏడాది సెప్టెంబరులో సిద్దిపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్‌బాల్ పోటీల్లో సత్తాచాటింది. ఈనెల 3 నుంచి 6వరకు వికారాబాద్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న నందిని జాతీయస్థాయి క్యాంపునకు ఎంపికైంది.

విల్లు ఎక్కుపెడితే స్వర్ణం పక్కా

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో శ్రీహిత ప్రతిభ

శ్రీహిత విల్లు ఎక్కుపెట్టిందంటే స్వర్ణ పతకం పక్కా అని చెప్పొచ్చు. మహబూబ్‌నగర్ జిల్లా, హన్వాడ మండలంలోని రాంనాయక్ తండాకు చెందిన రవి, జ్యోతి దంపతుల శ్రీహిత 2021లో కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. 2022 జనవరిలో విజయవాడలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైంది. 2023, 2024లలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నది. గత ఏడాది ఏపీలోని గుంటూర్ జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో 6వ స్థానంలో నిలిచింది. ఈ నెల 9న హైదరాబాద్‌లో నిర్వహించిన సబ్‌జూనియర్ పోటీల్లో పాల్గొన్నది.

చిట్టి చేతులతో విల్లు సంధిస్తూ శ్రీహిత

సై అంటే సై

● రెజ్లింగ్‌లో రాణిస్తున్న గీత



నారాయణపేట జిల్లా, ధన్వాడకు చెందిన కె. గీత రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో రాణిస్తోంది. ప్రస్తుతం ధన్వాడ కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. హర్యానా రాష్ట్రంలోని ఫణిపథ్‌లో ఈ నేల 1 నుంచి 6 వ తేదీ వరకు జరిగిన అండర్ -19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయి పోటీల్లో 3వ స్థానంలో నిలిచి, బ్రౌంజ్ మెడల్ సొంతం చేసుకున్నది. గతంలో రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన పోటీల్లో పాల్గొని నాలుగవ స్థానం దక్కించుకున్న ఆమె నిరాశపడకుండా సాధన చేసి మూడవ స్థానానికి చేరింది. తన విజయానికి కారణం కోచ్ శ్రీనివాస్, తల్లి బజమ్మ, తండ్రి రుక్యానాయక్ ప్రోత్సాహమే కారణమని తెలిపింది.

రేజ్లింగ్(కుస్తీ) పోటీల్లో జాతీయ స్థాయిలో మూడో బహుమతి కైవసం చేసుకున్న గీత



'సువర్ణ' సి'తార'

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనలు



నారాయణపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట పట్టణానికి చెందిన శేషప్ప, జయమ్మ దంపతుల కుమార్తె సువర్ణ సితార్ వాయించడంలో నేర్పరి. స్థానిక బాలకేంద్రంలో 'సితార్' నేర్చుకున్న ఆమె 2019లో జరిగిన కళాఉత్సవ్ జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌లో జరిగిన జాతీయస్థాయి కళాఉత్సవ్ పోటీల్లో సువర్ణ సితార్ వాయించి ప్రశంసాపత్రం అందుకున్నది.

ప్రస్తుతం స్థానిక స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ సైన్స్ విభాగంలో చదువుతోంది.

- రాష్ట్ర స్థాయి పోటీల్లో సితార వాయిస్తున్న సువర్ణ (ఫైల్)

నెమలికి నేర్పిన నడకలు

- నృత్యంలో రాణిస్తున్న జ్యోత్స్నసింహ



జ్యోత్స్నసింహ నృత్యాభినయం

నెమలికి నేర్పిన నడకలివి అన్నట్లుగా జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన జ్యోత్స్నసింహ శాస్త్రీయ, జానపద నృత్యంలో రాణిస్తోంది. రాజేశ్వరి, జయసింహ దంపతుల కుమార్తె జ్యోత్స్న ఆరేళ్ల వయసు నుంచే స్థానిక బాలభవన్‌లో శిక్షణ పొందుతోంది. ఢిల్లీలో జాతీయస్థాయి, హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయిలో పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రశంసలందుకున్నది. అలాగే మహబూబ్‌నగర్, గద్వాల, నాగర్‌కర్నూల్, వనపర్తి పట్టనాల్లో పలు నృత్య ప్రదర్శనలు ఇచ్చింది. భవిష్యత్తులో ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని ఆమె చెప్తోంది.

అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న కొడావత్ స్వప్న

నాగర్‌కర్నూల్ జిలా, తిమ్మాజిపేట మండలం పుల్లగిరి తండాకు చెందిన కొడావత్ స్వప్న కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌లో చదువుకున్నది. ఆమె తన క్రీడా ప్రస్థానంలో జాతీయ స్థాయిలో ఒక బంగారు పతకం, 3 వెండి పతకాలను సాధించింది. 9వ తెలంగాణ యువ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2024లో 800 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించింది. దక్షిణ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ -2025లో 2000 మీటర్ల పరుగు పోటీల్లో వెండి పతకం, క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్‌లో వెండి పతకం, 35వ దక్షిణ జోన్ జూనిర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2024లో 1000 మీటర్ల పరుగులో వెండి పతకాలు సాధించింది. జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2023లో 2000 మీటర్ల పరుగులో 4వ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం హైదరాబాదులో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదు వుతోంది. రాబోయే రోజుల్లో భారత్ తరఫున అంతర్జాతీయ అథ్లెటిక్స్‌లో పాల్గొని పతకాలు సాధించడం తన చిరకాల కోరిక అంటోంది.



అందుకున్న పతకంతో అథ్లెట్ కొడావత్ స్వప్న

బాల్యానికి భరోసా

- ఆపరేషన్ ముస్కాన్‌తో బాలకార్మికులకు విముక్తి
- నీడనిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలు
- బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి
- నేడు జాతీయ బాలల దినోత్సవం



ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ ద్వారా బాలకార్మికులను గుర్తిస్తున్న దృశ్యం(ఫైల్)

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం)/ జోగుళాంబ గద్వాల/ వనపర్తి/ నవంబర్ 13 (ఆంధ్రజ్యోతి) : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం, బాలలను సంరక్షించి, భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. సంబంధిత శాఖల అధికారుల ఆధ్వర్యంలో బాలకార్మికులు విముక్తి కల్పించేందుకు ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాల్య వివాహాలతో ఎదురయ్యే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే అడ్డుకుంటున్నారు. సంబంధిత కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. బాధ్యతలపై చర్యలు తీసుకుంటున్నారు. తప్పిపోయిన బాలల వివరాలను సేకరించి సొంతూరుకు , తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా చర్యలు తీసుకుంటున్నారు. బాల కార్మికులుగా వెట్టి చాకిరీ చేస్తున్న బాలలను గుర్తిస్తున్నారు. తీవ్రతను బట్టి సదరు యజమానికి రూ.10 వేల నుంచి 20 వేల వరకు జరిమానా విధిస్తున్నారు. బాధిత పిల్లలకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు.

● మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటి వరకు 199 మంది బాలకార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించారు.

● జోగుళాంబ గద్వాల జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-11 లో 72 మంది బాలకార్మికులను గుర్తించారు. వారిలో 68 మందిని స్టేట్‌హోంకు పంపించారు. నలుగురిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఆపరేషన్ స్మైల్‌లో 44 మంది బాలలను గుర్తించారు. వారిలో స్టేట్‌హోమ్‌కు 24 మందిని పంపించి, 20 మందిని తల్లిదండ్రులకు అప్పగించారు.

● వనపర్తి జిల్లాలో ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ ద్వారా 2017 నుంచి 2025 జూలై వరకు జిల్లాలో 909 మంది బాలలను రక్షించారు. వారిలో 781 మంది బాలురు, 128 మంది బాలికలు ఉన్నారు. వారిలో 30 శాతం ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారు.

● మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు 46 బాల్య వివాహాలను నిలిపివేయించారు. గ్రామాల్లో బాలల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు.

● తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలు, హెచ్‌ఐవీ బాధిత బాలలకు దాతల సహకారంతో చేయూతనందిస్తున్నారు. వారికి నెలనెలా కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటి వరకు 184 మంది పిల్లలు లబ్ధి పొందుతున్నారు.

● తల్లిదండ్రులు లేని పిల్లలు, బాల కార్మికులు, వివిధ కారణాలతో ఒంటరైన బాల, బాలికలకు బాల సంరక్షణ కేంద్రాలు నీడనిస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 12 సంరక్షణ కేంద్రాల్లో 375 మంది పిల్లలు రక్షణ పొందుతున్నారు.

బాలల సంరక్షణకు కృషి

బాలల సంరక్షణకు విస్తృతంగా కృసి చేస్తున్నాం. ఎక్కడ బాల్యవివాహాలు జరిగినా, బాలలకు వేధింపులు ఎదురైనా అడ్డుకుంటున్నాం. బాధిత బాలలను సంరక్షించి, భవిష్యత్‌పై భరోసా కల్పిస్తున్నాం. ఈ విషయంపై ప్రజల్లోనూ చైతన్యం రావలసిన అవసరం ఉంది. బాలల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నాం.

- నర్మద, జిల్లా బాలల సంరక్షణ అధికారి, మహబూబ్‌నగర్

బాలకార్మికులు లేని జిల్లాగా గద్వాల



జోగుళాంబ గద్వాలను బాలకార్మికులు లేని జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. ఎక్కడైనా బాల కార్మికులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. నేటి చిన్నారులే రేపటి భావిభారత పౌరులని అందరూ గుర్తించాలి. బడీడు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండాలి. బాల కార్మికులను గుర్తించేందుకు ప్రజలు సహక రించాలి.

- శ్రీనివాసరావు ఎస్పీ, గద్వాల జిల్లా

కుక్కల పరుగు పందెం పోటీలు ప్రారంభం



గట్టులో కుక్కల పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

గట్టు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా గట్టులో అంబాభవాని జాతర సందర్భంగా గురువారం కుక్కల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను పీఏసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేష్ ప్రారంభించారు. కుక్కల పరుగు పందెం పోటీలలో పాల్గొనడానికి వివిధ గ్రామాల నుంచి కుక్కలతో యజమానులు హాజరయ్యారు. జాతర సందర్భంగా కుక్కల పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. నాయకులు రామకృష్ణారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాముడు, బజారి, అలీ, రాజప్ప, పటేల్ రామిరెడ్డి, పటేల్ పురుసోత్తం రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో ఏళ్ల తరబడి రాబడి

- డీసీసీబీ డైరెక్టర్ సుబాన్



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ సుబాన్

గద్వాల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆయిల్ పామ్ సాగుతో ఏళ్ళ తరబడి రాబడి పొందొచ్చని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ ఎంఏ సుబాన్ రైతులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో సమావేశపు హాలులో గురువారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సబ్సిడీపై ఆయిల్‌పామ్ మొక్కలు, డ్రిప్ సౌకర్యం కల్పిస్తోందని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే సాగు చేస్తున్న రైతులు తమ అనుభవాలను వివరించారు. సాగులో ఎదురవుతున్న సమస్యలను తెలిపి, నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి అక్బర్, డీసీసీబీ జిల్లా అధికారి శ్రీనివాస్, సీఈవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి శివనాగిరెడ్డి, డివిజినల్ అధికారి రాజశేఖర్, విస్తరణ అధికారి మేఘారెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు శశిధర్ గౌడ్, మేఘనాథ్, మంజునాథ్ పాల్గొన్నారు.

కురుమూర్తి స్వామి సన్నిధిలో సీఎం సోదరుడు



స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జి . మధుసూదన్‌రెడ్డి , సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి

చిన్నచింతకుంట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, చిన్నచింతకుంట మండలం, అమ్మాపూర్ సమీపంలోని కురుమూర్తి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనను అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ పట్టాలు రద్దు చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ



కొల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

కొల్లాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సీలింగ్, ప్రభుత్వ భూములకు అక్రమంగా జారీ చేసిన పట్టాలను వెంటనే రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాలనరసింహ, జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి ఫయాజ్ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలనర్సింహ, ఎస్‌ఎండీ ఫయాజ్ మాట్లాడుతూ ఎల్లూరు శివారులోని సర్వే నెంబర్ 359, 360, 364, 365 సర్వే నెంబర్లలోని సీలింగ్ ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు జారీ చేశారన్నారు. ఆ పట్టాలను రద్దు చేసి, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, లేకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు పాతి భూమిలేని పేదలకు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ భరత్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెబ్బేటి విజయుడు, కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, జిల్లా సమితి సభ్యులు కురుమయ్య, కన్నీరు మల్లయ్య, కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి హుండీ లెక్కింపు

సమకూరిన రూ. 21.93లక్షలు



జడ్చర్ల మండలంలోని గంగాపురం శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి హుండీ ఆదాయంతో దేవాదాయ శాఖ అధికారుల, ట్రస్టీ సభ్యులు, గ్రామస్థులు

జడ్చర్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్, జడ్చర్ల మండలంలోని గంగాపురం శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ హుండీని గురువారం లెక్కించారు. దేవాదాయశాఖ పర్యవేక్షణాధికారి వీణాదరి, ఆలయ కార్యనిర్వహణాధికారి దీప్తిరెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త గోకుల్ సమక్షంలో హుండీని తెరిచి నగదును లెక్కించారు. మొత్తం రూ.21,93,553 ఆదాయం సమకూరింది. దీంతో 2.10 కిలోల మిశ్రమ వెండిని భక్తులు కానుకలుగా సమర్పించారు. హుండీ లెక్కింపులో ఆలయ ట్రస్టు సభ్యుడు జనార్దన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగులో సస్యరక్షణ చర్యలు కీలకం

- పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మాధవి



తుమ్మలసూగూరులో గ్రామంలో మొక్కజొన్న సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మాధవి

తాడూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతిజ) : అన్నదాతలు యాసంగిలో సాగు చేసే మొక్కజొన్నకు సంబంధించిన రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కలిగిఉండాలని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రొఫెసర్ డాక్టర్ మాధవి అన్నారు. గురువారం మండలం లోని దత్తత గ్రామమైన తుమ్మలసూగురులో మొక్కజొన్నసాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివార ణకు చర్యలను రైతులకు తెలియజేశారు. 5మంది రైతులకు మొక్క జొన్న విత్తనాలను డీహెచ్‌ఎం117 రకాన్ని, చిక్కుడు విత్తనాలను ఆయిల్‌పామ్‌లో అంతర పంటలుగా వేసుకోవడానికి అందజేశారు. వ్యవసాయ కళాశాల డాక్టర్ భాను, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఉద్యాన విభాగం) ఎం.నవత, అసిస్టెంట్ ప్రొఫెసర్ (సేద్య విభాగం) డాక్టర్ ఈటెల సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ (వృత్తి శాస్త్ర విభా గం) కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీల్లో గద్వాల విద్యార్థికి ప్రథమ స్థానం



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో మెమొంటో అందుకుంటున్న విద్యార్థి

మల్దకల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : టీశాట్, ప్రధానోపాధ్యాయల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీల్లో జోగుళాంబ గద్వాల జిల్లా విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచాడు. మల్దకల్ మండలంలోని అమరవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కేశవర్ధన్ మూడు రోజుల క్రితం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో మొదటి స్థానాన్ని సొంతం చేసుకొని, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. రాష్ట్ర ఐటీ శాఖామంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా బహుమతిని అందుకు న్నాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎంఈవో సురేశ్, ప్రధానోపాధ్యాయుడు నరేశ్ అభినందించారు.

గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని వ్యక్తి మృతి

బొందలపల్లి గ్రామంలో విషాదం

నాగర్‌కర్నూల్ క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని పోలేమోని లక్ష్మయ్య(60) అనే వ్యక్తి నాగర్‌కర్నూలు జిల్లా బొందలపల్లి గ్రామంలో గురువారం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో ఓ వ్యక్తి నూతనంగా ఇల్లు నిర్మించుకొని మేస్త్రీలకు విందు ఏర్పాటు చేశాడు. ఆ విందుకు హాజరైన లక్ష్మయ్య మద్యం తాగిన తర్వాత భోజనం చేస్తుండగా మటన్ ముక్క గొంతులో ఇరుక్కొని శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడ్డాడు. విందులో పాల్గొన్నవారు ఆయన పరిస్థితిని గమనించి వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. నూతనంగా నిర్మించుకున్న వ్యక్తి ఇంట్లో ఈ ఘటన చోటుచేసుకోవడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

క్రైం కార్నర్

ఆవులకు నీళ్లు తాగించి వస్తానని.. అంతలోనే శవమై..

» చుక్క గోవింద్ మృతిపై అనుమానాలు



చుక్క గోవిందు(ఫైల్)

పెద్దకొత్తపల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన దేదినేనిపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం దేదినేనిపల్లి గ్రామానికి చెందిన చుక్కగోవింద్(40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా భార్యతో విభేదాల కారణంగా కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు. భార్య తన పుట్టింట్లో ఉంటోంది. వీరికి కుమారుడు ఉన్నాడు. బుధవారం సాయంత్రం ఆవులకు నీళ్లు తాపి వస్తానని చెప్పి పొలం వద్దకు వెళ్లారు. తెల్లారినా రాకపోయేసరికి పొలం వద్దకు వెళ్లి చూడగా గ్రామ శివారులోని బాటలో అనుమానాస్పదస్థితిలో మృతి చెంది ఉన్నాడు.

ఈ విషయంపై తల్లి చుక్క బండలమ్మ తన కుమారుడి మృతి పట్ల అనుమానం ఉందని పెద్దకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని ఎస్‌ఐ వి.సతీష్ తెలిపారు. ఈ మేరకు సంఘటన స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అదుపు తప్పి ఆటో బోల్తా

» ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

అలంపూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి, కోనేరు మార్గం మధ్యలో అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా చికిత్స పొందుతూ ఒకరి మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగాఉంది. ఈ సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బుక్కాపురం గ్రామానికి చెందిన ధనుంజయ ప్రతి రోజూ అలంపూర్ చౌరస్తాకు ప్యాసింజర్ ఆటో నడుపుకునేవాడు. ఇదే క్రమంలోనే అలంపూర్ చౌరస్తా నుంచి బుక్కాపురం గ్రామానికి ప్యాసింజర్‌తో ఆటో వస్తుండగా, లింగనవాయి, కోనేరు గ్రామాల మార్గం మధ్యలో అదుపు తప్పి బోల్తా పడింది. లక్ష్మమ్మ, ఈదమ్మ, చాకలి కృష్ణకు స్వల్ప గాయాలు కాగా, శ్రీదేవమ్మ, ముప్పసాని రాముడుకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే అక్కడే ఉన్న స్థానికులు 108 అంబులెన్సులో అలంపూర్ చౌరస్తాలోని వందపడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ముప్పసాని రాముడు మృతి చెందాడని, శ్రీదేవమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

యువకుడి దారుణ హత్య

నవాబ్‌పేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఏ తగాదాలు ఉన్నాయో తెలియదు కానీ ఓ యువకుడి (28)ని హత్య చేసి దుండగులు తగులబెట్టి హత్య చే శారు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్ పేట మండలంలోని యన్మనగండ్ల గేట్ సమీపంలో గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన గాండ్ల శివయ్యకు సంబంధించిన పొలంలో తగులబెట్టిన మృతదేహం ఆ యన దగ్గర పని చేసే చంద్రయ్యకు కనిపించింది. వెంటనె తన యజమాని, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఎస్‌ఐ విక్రం సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి ఆనవాళ్ల సేకరించారు. అనంతరం మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు చేరుకుని క్లూస్‌టీం సీఐ రవికుమార్, జాగిలాన్ని రప్పించారు. రాత్రి కావడంతో జిల్లా ఆసుపత్రికి తర లించారు. మృతుడు మహబూబ్‌నగర్‌కు చెందినవాడిగా పోలీసులు అనుమా నిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ఓ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైనట్లు తెలియడంతో పోలీసులు ఆ దిశగా విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అమెజాన్ ఆన్‌లైన్ స్టోర్‌లో పుస్తకం ఆర్డర్..

- రూ.1,43,500 డ్రా.. సైబర్ క్రైమ్ కేసు నమోదు

ఊర్కొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ కృష్ణదేవ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాదారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీపురం హుస్సేనయ్య ఈ నెల 6న అమెజాన్ ఆన్‌లైన్ స్టోర్‌లో పుస్తకం ఆర్డర్ చేశారు. ఆర్డర్ చేసిన పుస్తకం ఎంత సమయంలో వస్తుందోనని ఆత్రుతతో ఈ నెల 10 యూట్యూబ్‌లో అమెజాన్ టోల్ ఫ్రీ నంబరు వెతికి 7761953085 ఫోన్ చేయడంతో లింకు పంపించారు. దాంతో లింకు ఓపెన్ చేయగా మొదట రూ.47,500/-, వెంటనే రూ.49,000/- తిరిగి రూ.47,000/- అకౌంట్ నుంచి మొత్తం రూ.1,43,500 డ్రా అయ్యాయి. వెంటనే అనుమానం వచ్చి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబరు 1930కి కాల్ చేశారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ చేరుకొని ఫిర్యాదు చేయడంతో సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

వరికోత మిషన్‌లో చెలరేగిన మంటలు

రాజాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాజాపూర్ మండల పరిధిలోని కల్లేపల్లి గ్రా మంలో వరికోత మిషన్‌లో మంటలు చెలరేగిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. అగ్ని మాపక సిబ్బంది తెలిపిన సమాచా రం ప్రకారం.. ఓ రైతు వ్యవసాయ పొలంలో వరి కోతలు కోయడానికి వెళ్లిన మిషన్‌ను స్టార్ట్ చేస్తున్న సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో వాహనంలో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రై వరు హుటాహుటిన కిందకు దిగిపోయాడు. అగ్నిమాపక సిబ్బందికి సమా చారం అందిచడంతో అక్కడికి వెళ్లి మంటలను ఆర్పినట్లు లీడింగ్ ఫైర్‌మన్ లక్ష్మీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అక్కడ ఉన్న వారందరు ఊపిరి పిల్చుకున్నారు. మిషన్ గుండ్లపోట్లపల్లి గ్రామానికి చెందిన రాజాశేఖర్ రెడ్డిగా గుర్తించారు. జడ్చర్ల ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ రాజేందర్, సురేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. సమస్యలతో సతమతం!



పేట జిల్లా గ్రంథాలయ భవనం



నారాయణపేటలో ఇరుకుగా ఉన్న గ్రంథాలయం

» పేట జిల్లాలో పరిస్థితి అధ్వానం
» ఏడింటికి పార్ట్ టైం వర్కర్లే..
» మూడు మునిసిపాలిటీల్లో ముగ్గురు గ్రంథ పాలకులు
» నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

నారాయణపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు సమస్యలతో సతమతమౌతున్నాయి. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా పది గ్రంథాలయాలు ఉండగా ఏడు చోట్ల గ్రంథ పాలకులు లేక పార్ట్ టైం వర్కర్లతోనే కొనసాగుతున్నాయి. అరకొర పుస్తకాలతో పాఠకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు జరుగనున్నాయి. నారాయణపేట మునిసిపల్ కార్యాలయం దగ్గరున్న గ్రంథాలయం అరకొర వసతులతోనే ఇరుకైన గదిలోనే నెట్టుకొస్తున్నారు. అయితే నారాయణపేట పట్టణ శివారులోని ఎర్రగుట్ట దగ్గర రూ.2 కోట్ల వ్యయంతో చేపడుతున్న జిల్లా గ్రంథాలయం నిర్మాణం పనులను 80 శాతం పూర్తి అయినా నిధుల కొరతతో 20 శాతం పనులు చేపట్టక అసంపూర్తిగా మిగిలిపోయాయి. దామరగిద్దలో ఎనిమిదేళ్ల క్రితం సొంత భవనం సమకూరినా పార్ట్‌టై వర్కర్‌తోనే నెట్టుకొస్తున్నారు. ధన్వాడలో ఉన్న గ్రంథాలయ భవనం బావిగుంతపై నిర్మించడంతో భవనం బీటలు వారింది.

నర్వ గ్రంథాలయానికి తాత్కాలిక మరమ్మతులు లేక పార్ట్‌టైం వర్కర్‌తో కొనసాగుతున్నది. మద్దూర్‌లో సొంత భవనం లేక అద్దె భవనం శిథిలావస్థలో కొన సాగుతున్నది. కోస్గిలో అధునాతన గ్రంథాలయం కొత్త భవనంలో కొనసాగుతున్నది. మరికల్ పాత పంచాయతీ కార్యాలయంలోనే గ్రామీణ గ్రంథాలయం కొనసాగుతున్నది.

కొత్త కృష్ణా మండలంలో గ్రంథాలయం లేక విద్యాభిమానులతో పాటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మాగనూర్‌లో శిథిలావస్థ సొంత భవనంలో గ్రంథాలయం కొన సాగుతున్నది. ఊట్కూర్‌లో పార్ట్‌టైం వర్కర్‌తో నెట్టుకొస్తున్నారు. మక్తల్‌లో గ్రంథాలయం పురాతన భవనం, రెండు దుకాణాలు ఉండడంతో కాస్తా గ్రంథాలయానికి కలిసి వస్తున్నది. జిల్లా వ్యాప్తంగా నారాయణపేట, మక్తల్, కోస్గి మునిసిపాలిటీలలో లైబ్రేరియన్లు ముగ్గురే ఉండటం గమనార్హం.

ఇరిగేషన్ భూమిలో హద్దులు కేటాయింపు

» హద్దులు పెట్టకపోవడంతోనే ప్రైవేటు వ్యక్తుల సాగు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కోస్గి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. 'భూ మాయ-రేకులకుంట శిఖం భూమి అక్రమ రిజిస్ట్రేషన్' శీర్షికన గురువారం పబ్లిష్ అయిన కథనంతో ఆ ప్రదేశానికి అధికారులు తరలివచ్చారు. కోస్గి మండలం రేకులకుంటలో 466సర్వే నెంబర్‌లోని ఇరిగేషన్ శాఖకు కేటాయించిన భూమి హద్దులు ఏర్పాటు చేశారు. ఇకనుంచి ఈ భూమిలో ఎలాంటి పంట సాగు చేసినా, హద్దులు తొలగించినా సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఇరిగేషన్ డీఈ ఆనంద్ కిశోర్, ఏఈలు నిర్మల, పవన్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు.గతంలో హద్దులు లేకపోవడంతోనే ప్రైవేటు వ్యక్తులు ఈ భూమిని సాగు చేశారని పేర్కొన్నారు.



రేకులకుంటలో హద్దులు కేటాయించి రాళ్లకు నెంబర్లు వేస్తున్న అధికారులు

రెవెన్యూ రికార్డు ప్రకారం పట్టాచేశాం

మోకాపై భూమిలేకున్నా మా దగ్గర ఉన్న రెవెన్యూ రికార్డు ప్రకారం పట్టా చేశాం. 466లో మొత్తం భూమి 10 ఎకరాల 38 గుంటల భూమి ఉంది. అందులో ఇరిగేషన్ శాఖకు 2ఎకరాల 29 గుంటల భూమి ఉంది. అయితే మిగిలిన 8ఎకరాల 9గుంటలు పట్టాకాని మోకాపై భూమి తక్కువగా ఉన్నా తమకు సంబంధం లేదు. యథావిధిగా రికార్డు ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తాం.

- శ్రీనివాసులు, తహసీల్దార్

సర్టిఫికెట్లలో తప్పులు లేకుండా చూసుకోవాలి

» ఎస్సీ డెవలప్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ సునీత



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ డెవలప్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ సునీత

పాలమూరు యూనివర్సిటీ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు దరఖాస్తు చేసుకునే ముందు సర్టిఫికెట్లలో తప్పులు లేకుండా చూసుకోవాలని ఎస్సీ డెవలప్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ సునీత అన్నారు. గురువారం పీయూలోని ఫార్మసీ ఆడిటోరియంలో చదువుతున్నటువంటి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40 శా తం ప్రకారం స్కాలర్‌షిప్‌లు జమచేయడం జరుగుతుందన్నారు. ఎ స్సీ విద్యార్థులకు ఈ విద్యాసం వత్సరం నుంచి స్కాలర్‌షిప్‌లు వారి అకౌంట్‌లలో జమ చేయ నున్నట్లు తెలిపారు. స్కాలర్ షిప్‌కు దరఖాస్తు చేసేటప్పుడు టెన్త్ మెమో, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్‌లలో వివరాలు అన్ని ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రవికాంత్, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి, ఎస్సీ వెల్ఫేర్ వార్డెన్ కృష్ణమోహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు ప్రోత్సాహకాలు

» ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ మధుసూదనాచారి



పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనపై పరిశ్రమల యాజమాన్యాలకు అవగాహన కల్పిస్తున్న పీఎఫ్ కమిషనర్ మధుసూదనాచారి

జడ్చర్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నూతన ఉద్యోగాలు కల్పించేందుకు, ఉద్యోగాలు పెంచేందుకు పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించేందుకు పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ మధుసూధనాచారి తెలిపా రు. అలాగే ఉద్యోగంలో చేరిన వారికి సైతం ఇది వర్తిస్తుందన్నారు. మహబూబ్‌నగర్ జి ల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోని అరబిందో ఫార్మా పరిశ్రమలో సెజ్‌లోని పరిశ్రమలు, టీఎస్‌ఐఐసీలోని పరిశ్రమల యాజమాన్యాలకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పథకం గురించి వివరించారు. ఈ పథకానికి రూ.99,446 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందని వివరించారు. పరిశ్రమలలో చేరే ఫస్ట్ టైం ఉద్యోగికి పీఎఫ్ రిజిస్టర్డ్ ఉన్న పరిశ్రమలలో చేరిన ఉద్యోగికి మొదటి ఆరు నెలలకు రూ. 7500 అతని ఖాతాలో జమ చేస్తారని తెలిపారు. మరో ఆరు నెలలు గడిచిన అనంతరం మరో రూ. 7500 సదరు ఉద్యోగిపై కొంత కాలం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తారని, అనంతరం వడ్డీతో సహ ఉద్యోగికి అందచేస్తారని వివరించారు. ఈ పథకం ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రారంభం అయ్యిందని, 31 జూలై 2027 వరకు అమలు చేయబడుతుందని పేర్కొన్నారు. అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రామకృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్‌రావు, అకౌంటింగ్ అధికారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి అథ్లెటిక్స్
అస్మితా ఖేలో ఇండియా లీగ్

» అండర్-14,16 విభాగాల్లో పోటీల నిర్వహణ
» హాజరుకానున్న 100 మంది క్రీడాకారులు



అథ్లెటిక్స్ అస్మిత ఖేలో ఇండియా లీగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అస్మిత ఖేలో ఇండియా లీగ్ బాలికల అండర్-14, 16 అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీపీహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(శాయ్), ఖేలో ఇండియా పోటీలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా-ఎన్‌ఎస్‌ఆర్‌ఎస్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న క్రీడాకారులు మాత్రమే జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఆడే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు 100పైగా క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. కోచ్ సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించాలి

» ఆర్చరీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్



రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించాలని ఆర్చరీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్ అన్నారు. ఈ నెల 16న హైదరాబాద్‌లోని కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ ఆర్చరీ చాంపియన్ షిప్ టోర్నీకి ఎంపికైన జిల్లా క్రీడాకారులను గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. కోచ్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు

బాలుర విభాగంలో: సాయిమణిశ్వర్, విష్ణువర్ధన్, రామావత్‌రవి, దేవిరామ్, శివకుమార్, లక్ష్మీకాంత్, సాయితేజ, హర్షవర్ధన్.

బాలికల విభాగంలో: సమీక్ష, డి.సమీక్ష, కె.శ్రావణి, అయేషసిద్ధిఖ, శ్రీహిత, సాత్విక

అత్యపత్య పోటీలకు జిల్లా క్రీడాకారుడు



అత్యపత్య ఫెడరేషన్ కప్ పోటీలకు ఎంపికైన కైఫ్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కల్వకుర్తి పట్టణంలో నేటి నుంచి నిర్వహించనున్న అత్యపత్య ఫెడరేషన్ కప్ నేషనల్ చాంపియన్‌షిప్‌కు జిల్లా కేంద్రానికి చెందిన కైఫ్ ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి సెలక్షన్స్ ట్రయల్స్‌లో ప్రతిభ చాటి జాతీయస్థాయి టోర్నీలో తెలంగాణ జట్టుకు ఎంపికయ్యాడు. ఫెడరేషన్ కప్‌కు ఎంపికావటం పట్ల జిల్లా అత్యపత్య అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ ముంతాజుద్దీన్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్త చేశారు. టోర్నీలో ప్రతిభ చాటి రాష్ట్ర జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఉత్సాహంగా నెట్‌బాల్, క్రికెట్ జట్ల ఎంపికలు



స్టేడియంలో నెట్‌బాల్ ఎంపికలు నిర్వహిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉమ్మడి జిల్లా అండర్-14, 17, 19 నెట్ బాల్ బాల,బాలికల జట్ల ఎంపికలు జిల్లా స్టేడియంలో, అండర్-14 క్రికెట్ బాలుర జట్ల ఎంపికలు ఎండీసీఏ మైదానంలో నిర్వహించారు. ఎంపికలను డీవైఎస్‌వో శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి హాజరై ప్రారంభించారు. నెట్‌బాల్ ఉమ్మడి జిల్లా ఎంపికలు నిర్వహించామని, అండర్-14 ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలు ఈ నెల 15 నారాయణపేట జిల్లాలో నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ తెలిపారు. అథ్లెటిక్స్‌లో 200, క్రికెట్‌లో 150 మంది క్రీడాకారులు ఎంపికలకు హాజరయ్యారు. కార్యక్రమంలో పీడీలు వేణుగోపాల్, జ్యోతి, అబ్దుల్లా, మోయిన్, పరశురాం, రాంమోహన్, ఖాజాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి 35 ఏళ్ల జైలుశిక్ష, జరిమానా

ఎర్రవల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బాలికను కిడ్నాప్ చేసి రేప్ చేసిన ఘటనలో నిందితుడికి 35ఏళ్ల జైలు శిక్ష, రూ.50వేల జరిమానాను విధించారు. కోదండాపురం ఎస్‌ఐ మురళి కథనం ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని రాజశ్రీ గార్లపాడు గ్రామానికి చెందిన చాకలి హరిశ్చంద్ర 2017లో ఓ బాలికను కిడ్నాప్ చేసి, రేప్ చేయడంతో పోక్సో కేసు నమోదు చేశారు.

గురువారం గద్వాల జిల్లా స్పెషల్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో తుది తీర్పు వెలవడింది. జిల్లా కోర్టు న్యాయాధికారి రవికుమార్ నిందితుడికి 35ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.50వేల జరిమానాను విధించి జైలుకు తరలించారు.

నాకాబందీ

» ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసుల తనిఖీలు



అర్ధరాత్రి సరిహద్దులో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్పీ

కృష్ణ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా కృష్ణ మండల పరిధిలోని గుడేబల్లూరు శివారులో గల కర్ణాటక సరిహద్దులోని చెక్‌పోస్టు వద్ద బుధవారం అర్ధరాత్రి నాకాబందీ చేపట్టారు. ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీలలో ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు సీఐలు, 8 మంది ఎస్‌ఐలు, మొత్తం 65 మంది పోలీసులు పాల్గొన్నారు. జాగిలాలతో 367 వాహనాలు తనిఖీలు నిర్వహించారు. పోలీసులు ధాన్యంతో వస్తున్న రెండు లారీలు, ఒక ఇసుక లారీ, 200 లీటర్ల డీజిల్‌ను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రం ఇతర రాష్ట్రాల సరిహద్దులు కలిగి ఉండటం వలన తెలంగాణకు వచ్చే నిషేధించబడిన డ్రగ్స్, గంజాయి, గుట్కా, ఇసుక, అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలు, పీడీఎస్ రైస్ వంటి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఏవైనా అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు అన్నారు. రాత్రివేళలో అక్రమ వ్యాపారాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అదనపు ఎస్పీ మహమ్మద్ రియాజ్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐలు రామ్‌లాల్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయుడు



విద్యార్థి వీపుపై ఏర్పడిన వాత

కల్వకుర్తి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పరీక్ష రాయడానికి విద్యార్థులు మెల్లగా వస్తున్నారని విద్యార్థులనుద్దేశించి ఉపాధ్యాయుడు జోక్ వేశారు.. దీంతో విద్యార్థులు నవ్వారని సదరు ఉపాధ్యాయుడు వాతలు పడేలా కర్రతో చితకబాదాడు.. ఈ సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని స్టేడియంలో నడుస్తున్న బీసీ గురుకుల పాఠశాలలో గురువారం వెలుగు చూసింది. క్రమశిక్షణ పేరుతో విద్యార్థులను తరచుగా దండిస్తాడని ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. విద్యార్థులను ఆసుపత్రికి తరలించకుండా పాఠశాలలో చికిత్స అందించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పరీక్ష రాయడానికి మెల్లిగా నడుస్తున్నామనే కారణంతో ఉపాధ్యాయుడు జోక్ వేస్తే నవ్వామన్నారు. కర్రతో ఇష్టం వచ్చినట్లు కొట్టాడని విద్యార్థులు చెబుతున్నారు. దీంతో విషయం తెలుసుకున్న బీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా గురువారం గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ విషయం బయటకుచెబితే టీసీలు ఇచ్చి ఇంటికి పంపిస్తామని విద్యార్థులను బెదిరిస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ అడ్మినిస్ట్రేషన్ లోపంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వెంటనే ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఎస్‌ఎఫ్ నాయకులు రామచందర్, ఆంజనేయులు, రమేష్, నాగరాజు, సైదులు పాల్గొన్నారు.

నెట్టెంపాడులో మొసళ్ల కలకలం

» రోడ్లపై సంచరిస్తున్న మూడు మొసళ్ల



నెట్టెంపాడు గ్రామ సమీపంలో రోడ్డుపై సంచరిస్తున్న మొసలి

ధరూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ధరూర్ మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామ సమీపంలో ఉన్న కుంట పరిసర ప్రాంతాల్లో మొసళ్ల సంచరిస్తూ కలకలం రేపుతున్నారు. నిత్యం రోడ్లపైకి రావడంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కాగా, ఎస్సీ కాలనీలో ఉన్న కుంటలో గత సంవత్సరం క్రితం ఒక మొసలి కనపడగా, మరో రెండు మొసళ్లు సంచరిస్తూ ఒడ్డుకు వస్తుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. కాగా, గురువారం ఆరు అడుగుల పొ డవున్న మొసలి కుంటలో చేపలను పట్టిన దృశ్యం అందరినీ భ యాందోళనకు గురిచేసింది. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పం దించి మొసళ్లను బంధించి సమీపంలోని రిజర్వాయర్‌లో వదిలేయా లని గ్రామస్థులు కోరారు.

డిగ్రీ కళాశాలను సందర్శించిన
ఉన్నత విద్యా మండలి చైర్మన్

కల్వకుర్తి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో వసతులను, విద్యాబోధన తీరును, పరిసరాలను ఆయన పరిశీలించారు. అనంతరం కళాశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్ శర్వాణిని అడిగి తెలుసుకున్నారు.

కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

ఇంటర్వ్యూ..

మత్తు పదార్థాల విక్రయాలపై ఉక్కుపాదం

- సద్దాం హుస్సేన్, ఎస్‌ఐ



అచ్చంపేట టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సద్దాం హుస్సేన్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

అచ్చంపేట పోలీసు స్టేషన్‌లో క్రైం రేటు ఎలా ఉంది ?

ప్రస్తుతం స్టేషన్‌లో క్రైం రేటు 264 ఉంది.

ఇటీవల కాలంలో ఏమైనా పోక్సో కేసులు నమోదయ్యాయా ?

ఈ నెలలో 2 పోక్సో కేసులు నమోదు అయ్యాయి. అవి దర్యాప్తులో ఉన్నాయి.

రాత్రి వేళల్లో కాలనీలలో పెట్రోలింగ్ జరగడం లేదని అంటున్నారు కదా?

అలా ఏమీలేదు. ప్రతీ కాలనీలో రాత్రి వేళలో బ్లూకోర్టు కారు, నైట్ డ్యూటీలో ఉన్న పోలీసులు గస్తీ చేస్తున్నారు.

పట్టణ శివారు ప్రాంతాలు మద్యం ప్రియులకు అడ్డాలుగా మారాయి, ఏమైన చర్యలు తీసుకుంటున్నారా ?

పట్టణంలోని నిఘా కెమెరాలు పని చేస్తున్నాయి. ప్రతీ ఒక్కరు ఇంటి ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. పట్టణ శివారు ప్లాట్లలో మద్యం సేవిస్తున్నట్లు తెలిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటాం.

పట్టణవాసులకు మీరిచ్చే సందేశం ఏమిటి ?

యువత మద్యానికి దూరంగా ఉండాలి. వాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎవరు విక్రయించినట్లు తెలిసినా తక్షణమే 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

న్యూస్ బాక్స్

కాళోజీ ఆశయ సాధనకు కృషి

ఊర్కొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కాళోజీ నారాయణరావు ఆశయసాధనకు కృషి చేద్దామని ప్రజాసంఘాల నాయకులు కంఠం రాములు, జహీర్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. నాయకులు పాల్గొన్నారు.

బాధితునికి పరామర్శ

వెల్దండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గుంటి వెంకటేష్‌ను గురువారం పీఏసీఎస్ డైరెక్టర్ మొక్తాల శేఖర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు.

అందెశ్రీకి ఘన నివాళి

తాడూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందిన ప్రముఖ గేయ రచయిత జయ జయహే తెలంగాణ గీత రచయిత అందెశ్రీ అకాల మరణం పట్లయావత్తు తెలంగాణ ప్రజలందరూ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారని కళాశాల అధ్యాపకులు, స్టూడెంట్ కౌన్సిలర్ నర్రా ప్రవీణ్‌రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి గురువారం కళాశాల ఆవరణలో మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఆయన రచనా శైలిని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

అచ్చంపేటటౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలో న్యాయవాదులపై ఇటీవల చోటుచేసుకున్న పోలీసుల దౌర్జన్య చర్యలను ఖండిస్తున్నామని అచ్చంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్ అన్నారు. న్యాయవాదులపై జరిగిన దాడులను నిరసిస్తూ గురువారం పట్టణంలోని న్యాయవాదులు నిరసన తెలిపారు. న్యాయవాద వృత్తి గౌరవాన్ని కించపరిచే విధంగా పోలీసుల ప్రవర్తన సాగడం అభ్యంతరకరమని అన్నారు. బాధ్యులైన పోలీసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రవీందర్‌రెడ్డి, వెంకటరమణ, వెంకట్‌శెట్టి, శ్రీధర్‌రావు, రాజేందర్, సత్తయ్య, సుధాకర్, రాంచంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ, కృష్ణ, వినోద్, చక్రు, చందులాల్ పాల్గొన్నారు.

'న్యాయవాదిపై దాడి హేయమైన చర్య'

కల్వకుర్తి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదిపై జరిగిన దాడి హేయమైన చర్య అని కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి అన్నారు. దాడికి నిరసనగా కల్వకుర్తి కోర్టు ఎదుట గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఆయన మాట్లాడుతూ కోర్టు ఆవరణలో బహిరంగంగా న్యాయవాదిపైదాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో న్యాయవాదులు లక్ష్మణ్‌రాజ్, రాంగోపాల్, బి.మల్లేష్, నాగరాజు, ఎగిరిశెట్టి మల్లేష్, శ్రీను, ప్రశాంత్, శ్రీశైలం పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

అచ్చంపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కోమటికుంట గ్రామానికి చెందిన రేణుక అనే మహిళను గురువారం 108 వాహనంలోనే ప్రసవం అయ్యింది. కాన్పు కోసం 108అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్‌కు తరలిస్తుండగా నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ సిబ్బంది ప్రసవం చేశారు. మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలను నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అంబులెన్స్ టెక్నీషియన్ వెంకటేశ్, పైలెట్ కిరణ్, పీఎం శ్రీకాంత్, ఈఎంఈ శ్రీనివాస్ అభినందించారు.

జమ్ము మొలిచి.. నీరు నిలిచి..

- పంట కాలువల్లో పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలు
- ముందుకు పారని నీరు
- యాసంగి సాగు అనుమానమే!



పెంట్లవెల్లి దగ్గర జమ్ముతో పేరుకుపోయిన కాలువ

పెంట్లవెల్లి నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వివిధ చెరువుల నుంచి పంట పొలాలకు నీరు పారే కాలువలు గడ్డి, పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. నీరు సరిగా పారక, పొలాలకు అందడంలేదు. మండలంలోని పెరుమాళ్లచెరువు, బాపనికుంట, చౌటచెరువులకు శ్రీవారి సముద్రం నుంచి కాలువల ద్వారా నీరు పారుతుంది. శ్రీవారి సముద్రం నుంచి విడుదలయ్యే నీటిని ఆధారం చేసుకుని పెంట్లవెల్లి, యంగంపల్లి, కొల్లాపూర్ మండలం రామాపురం, నర్సింగరావుపల్లి, నర్సింగాపురం తదితర గ్రామాలకు గ్రామాల రైతులు వందల ఎకరాల్లో పంటలు సాగుచేస్తారు. కాలువల్లో జమ్ము, నాచు, కంపచెట్లు పేరుకుపోవడంతో శ్రీవారి సముద్రం, ఇతర చెరువుల నుంచి వచ్చే నీరు ముందుకు పారడం లేదు. గతంలో ప్రతీ సంవత్సరం రెండు సార్లు కాల్వల మరమ్మతులు చేపట్టేవారు. రైతులు కూడా రెండు పంటలు పండించుకునేవారు. ఈ సంవత్సరం అధికారు లు పట్టించుకోకపోవడంతో నీరు వాగులో కలిసి అక్కడి నుంచి కృష్ణానదిలో కలుస్తోంది. అధికారులు చొరవ చూపి కాలువలు మరమ్మతులు చేపట్టాలి.

కాలువలు మరమ్మతు చేపట్టాలి



కాలువలు మరమ్మతు లేకపోవడంతో శ్రీవారి సముద్రం నుంచి విడుదలయ్యే నీరు వాగులో కలుస్తోంది. గతంలో ప్రతీ సంవత్సరం కాలువల మరమ్మతులు చేపట్టేవారు. ఈసారి చేపట్టలేదు. కాలువల మరమ్మ తులు చేపట్టాలి.

- ఆకునమోని చంద్రయ్య, రామాపురం

సిమెంటు కాలువ నిర్మించాలి



శ్రీవారి సముద్రం నుంచి పెంట్లవెల్లి పెరుమాళ్ల చెరువు వరకు సిమెంట్ కాలువలు నిర్మించాలి. మట్టి కాలువ కావడంతో జమ్ము, నాచు, కంప చెట్లతో కాలువ నిండి ఉం టుంది. అధికారులు చొరవ చూపి సిమెంటు కాలువ నిర్మించాలి.

- రఫియొద్దీన్, పెంట్లవెల్లి

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

- అదనపు కలెక్టర్ అమరేందర్



దాసర్లపల్లి సమీపంలోని ఇసుక క్వారీలను పరిశీలించి తహసీల్దార్ సునీతతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అమరేందర్

ఉప్పునుంతల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : అనుమతులు లేకుండా దుందుభీ వాగు నుంచి ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ అమరేందర్ హెచ్చరించారు. దాసర్లపల్లి గ్రామస్థుల ఫిర్యాదు మేరకు గురువారం తహసీల్దార్ సునీతతో కలిసి దుందుభీ వాగులో ఇసుక క్వారీలను ఆయన పరిశీలించారు. దుందుభీ వాగులో పెద్ద పెద్ద యంత్రాలతో ఇసుక తరలిస్తుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తర్వలోనే మన ఇసుక మన వాహనం పథకం ద్వారా ప్రభుత్వం ఇసుక సరఫరా చేస్తుందని ఆయన తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వాహనాలు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. నిత్యం తిరిగే వాహనాల వల్ల రోడ్లు గుంతలు పడ్డాయని గ్రామస్థులు అదనపు కలెక్టర్ దృషికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ లాలు ఉన్నారు.

ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



జీడిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే కోరారు. గురువారం కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వావిలాల ఉమామనీశా, సంజీవ్‌కుమార్‌యాదవ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మాజీ జడ్పీటీసీ ఎన్.అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్ రెడ్డి, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ మైదానంలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కల్వకుర్తి స్టేడియంలో మౌలిక వసతుల కల్పనకు కావాల్సిన నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల రాములు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉమామనీలా సంజీవ్‌కుమార్‌యాదవ్, సీఐ బి.నాగార్జున, వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పసుల రమాకాంత్‌రెడ్డి, కొండల్, కాంగ్రెస్ నాయకులు దున్న భాస్కర్, పలువురు నాయకులు తదితరులుపాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



ఉప్పునుంతల : ఉప్పరిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల/ లింగాల/ అమ్రాబాద్/ మన్ననూరు/ వంగూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నియోజకవర్గంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఉప్పునుంతల, లింగాల, అమ్రాబాద్, మన్ననూరు, వంగూరు మండలాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఓ చోట కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న కంటివైద్య శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే సందర్శించారు. ఇదే మండల కేంద్రంలోని అభినవ వీర మణికంఠ ఆలయంలో అయ్యప్పస్వామి మహా పడి పూజను ఘనంగా నిర్వహించగా, ఎమ్మెల్యే సందర్శించి పూజలు చేశారు. ఆయనను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అమ్రాబాద్ మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డువిస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులను వెంటనే పూర్తి చేయాలని పీఆర్ ఏఈ రుక్మాంగదను ఆదేశించారు. నియోజకవర్గానికి రూ.2.70 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ మంజూరైనందున అమ్రాబాద్ మండలం మన్ననూరులోని గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ పరిశీలించారు. ఇక్కడ వృథాగా ఉన్న పాత పాఠశాల భవనాలను తొలగించి ఆ స్థలంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవన నిర్మాణాలు చేపట్టాలని, తక్షణమే పనులను చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. భవిష్యత్‌లో అమ్రాబాద్ మండలంలో గిరిజన సంక్షేమ నవోదయ, ఏకలవ్య మోడల్ పాఠశాలలను మంజూరు చేయిస్తానని అన్నారు. చారకొండ మండల కేంద్రంలోని రైతువేదికలో తహసీల్దార్ ఉమ అధ్యక్షతన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్‌తో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ పంపిణీ చేశారు. వంగూరు మండలం నిజంబాద, తిప్పారెడ్డిపల్లి, వంగూరులలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పడించిన పంటలకు ప్రభుత్వం మద్దతుధర కల్పించడంతో పాటు బోనస్ ఇస్తున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమన్నారు. ఉప్పునుంతలలో నాయకులు అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంతప్రతాప్‌రెడ్డి, బొజ్జ అమరేందర్‌రెడ్డి, ఏవో రమేష్, ఏపీఎం బాలచ్చయ్య, రైతులు ఉన్నారు. లింగాల వైద్య శిబిరం నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, కంటి వైద్య నిపుణులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారి వెంకటయ్య, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండీ షఫీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మక్తర్ ఉన్నారు. లింగాల అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో గురుస్వాములు గోపి నాయక్, శ్రీనివాసులు, రామ్మోహన్‌రావు, అయ్యప్ప, ఆంజనేయస్వామి మాలధారణ స్వాములు ఉన్నారు. అమ్రాబాద్‌లో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాసమల్ల వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు బాల్‌లింగంగౌడ్, ముకరంఖాన్, రాజగోపాల్, తిరుపతయ్య గౌడ్, అజీమ్, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు. మన్ననూరులో సాంఘిక సంక్షేమ శాఖ ఏఈ అప్పారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు దాసరి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు జూలూరి సత్యనారాయణ, సంభు వెంకట్ రమణ, రహీం, రాజు, గోపాల్, బాలు, వెంకటయ్య, తుల్యా పాల్గొన్నారు. చారకొండలో పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జమ్మికింది బాల్‌రాంగౌడ్, మాజీ జడ్పీటీసీ భీముడు నాయక్, మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్ పాల్గొన్నారు. వంగూరులో పీసీబీ సభ్యుడు ఠాకూర్ బాలాజీ సింగ్, మాజి సర్పంచ్ అల్వాల్‌రెడ్డి, ఏవో ప్రియదర్శిని, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, క్యామ మల్లయ్య, సీఈతో విష్ణుమూర్తి, జనార్దన్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

వచ్చేనెల 26న సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

కందనూలు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం పట్టణంలో డిసెంబరు 26న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు మారేడు శివశంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ శతాబ్ది ఉత్సవాల కరపత్రాలను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 డిసెంబరు 26తేదీ నాటికి భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశ గడ్డపై ఏర్పడి వంద సంవత్సరాలు నిండిన సందర్భంగా ఖమ్మంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీచారి, పట్టణ సీపీఐ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాంగట్ల వెంకటస్వామి, చిన్నపాగ శ్రీనివాసులు, భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు మారేడు అనూష, చిన్నపాగ శాంతమ్మ, కార్మికులు బిరుదు, నారాయణ, చిన్న కుర్మయ్య పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు

అచ్చంపేటటౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో ఏళ్ల పాటు కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దెబ్బతీసే ఆ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో సీఐటీయూ మండల మహాసభ కామ్రేడ్ రాములు అధ్యక్షతన నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు ఉద్ధరించింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శంకర్ నాయక్, దేశ్యానాయక్, నాయకులు శివకుమార్, మల్లేష్, పార్వతమ్మ, ఏమయ్య, వెంకటయ్య, సైదమ్మ, శివలీల, రేణయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ లేక ఆగిపోయిన రిజిస్ట్రేషన్లు

- నాగర్‌కర్నూల్ తహసీల్దార్ కార్యాలయంలో నిరీక్షించిన ప్రజలు

కందనూలు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ తహసీల్దార్ లేకపోవడంతో రిజిస్ట్రేషన్లు గురువారం ఆగిపోయాయి. కొంతమంది భూ బదలాయింపు కోసం ఒక రోజు ముందుగానే స్లాట్‌బుక్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే తహసీల్దార్ లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో తిరిగి వెళ్లిపోయారు. తహసీల్దార్ రేపైనా వస్తారా అంటే రారనే సమాధానం కార్యాలయ అధికారుల ద్వారా తెలిసింది. అయితే తహసీల్దార్ కార్యాలయంలో లేకుంటే డిప్యూటీ తహసీల్దార్‌కు బాధ్యతలు అప్పజెప్పాల్సి ఉంది. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి డిప్యూటీ తహసీల్దార్ ఉండడంతో ఆ బాధ్యతలు ఆయనకు అప్పజెప్పకపోవడంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చి వచ్చిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ఇలాంటి దుస్థితి ఏర్పడడంతో మిగతా మండలాల్లో పరిస్థితి ఎలా ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి తహసీల్దార్ లేకపోవడంతో మరొక అధికారి నియమించి రెవెన్యూ భూ బదలాయింపు కార్యక్రమాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

ప్రాజెక్టుల భూ సేకరణ వేగవంతం చేయాలి

- ఆర్డీవోలకు కలెక్టర్ కీలక ఆదేశాలు

నాగర్‌కర్నూల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి 167కే నిర్మాణం, డిండి ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆర్డీవోలను ఆదేశించారు. సేకరణలో ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్‌తో కలిసి భూసేకరణపై ఆర్డీవోలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. భూసేకరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆర్డీవోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి ఆర్డీవోలు సురేష్, జనార్దన్‌రెడ్డి, బన్సీలాల్, సెక్షన్ సూపరింటెండెంట్ నారాయణ, కార్తీక్ పాల్గొన్నారు.

పనులు సకాలంలో ప్రారంభించాలి

వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో మంజూరైన పనులను సకాలంలో ప్రారంభించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల ప్రారంభానికి కావాల్సిన టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల వారీగా కలెక్టర్ సమీక్షించారు.

జేఏసీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

- జిల్లా కన్వీనర్ నిరంజన్ ముదిరాజ్

నాగర్‌కర్నూల్‌టౌన్, నవంబరు13 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 16న జిల్లా కేంద్రంలో నిర్వహించతలపెట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ పెబ్బేటి నిరంజన్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఈ సమావేశానికి జేఏసీ రాష్ట్ర నాయకులు విశారదన్ మహారాజ్, జస్టిస్ ఈశ్వరయ్య. చిరంజీవులు హాజరవుతారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు సాయి మహారాజ్, సురేష్, నాగార్జున, రమేష్, బాలకృష్ణ, చంద్రశేఖర్, కరాటే రాజు, మల్లేష్, వెంకటేష్, అరవింద్‌చారి, శివ, హరిచంద్ర, ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి ఎంఈవోను సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 11న సాతాపూర్‌లో జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు ప్రమాదానికి గురైన సంఘటనలో పెద్దకొత్తపల్లి ఎంఈవోను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ సుజాతకు వినతిప త్రం అందజేశారు. ఘటనలో జిల్లా ఉన్నతాధికారులు కేవలం ప్రధానోపాధ్యాయుడినే సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడం సరికాదని, ఎంఈవోను కూడా బాధ్యున్ని చేసి వెంటనే సస్పెం డ్ చేయాలని వంశీ, సిద్ధు, సాయిచరణ్ కోరారు.

కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

కోడేరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పదేళ్లలో గ్రామాలలో చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జనుంపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలో బావాయిపల్లి వాగుపై వంతెన నిర్మాణం కోసం తమ హయాంలో రూ.6కోట్లు మంజూరు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం వంతెనను పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు బంద్ అయ్యా, గ్రామ పార్టీ అధ్యక్షుడు శేశిరెడ్డి, ఇమామ్, శేషయ్య, లింగస్వామి, రాములు ఉన్నారు.

విద్యార్థులకు పరామర్శ

కందనూలు : పెద్దకొత్తపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను గురువారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనకు బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కో విద్యార్థికి రూ.5లక్షల నష్ట పరిహారం ప్రభుత్వం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

ఉప్పునుంతల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను గురువారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో శాంతి భద్రతలు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాల గురించి ఎస్‌ఐ వెంకట్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, సీఐ నాగరాజు ఉన్నారు.

లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి

తాడూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సిర్సవాడలో 9వ వార్డులో విద్యుత్ లోఓల్టేజీ సమస్యను పరిష్కరించేదుకు కృషి చేస్తానని విద్యుత్ శాఖ ఏఈ శ్రీరాములు అన్నారు. గురువారం క్షేత్ర స్థాయిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఓవర్‌లోడ్ కారణంగా లోఓల్టేజీ సమస్య తలెత్తుతుందని ఈ సమస్య అధిగమించేందుకు మరో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.

వైభవంగా సత్యసాయి బాబా రథోత్సవం ఊరేగింపు



సత్యసాయి బాబా చిత్రపటం ఊరేగింపు

కందనూలు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి బాబా వారి రథోత్సవం ఊరేగింపు కనుల పండువగా జరిగింది. మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యసాయి సేవాసమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ ప్రారంభించారు. సత్యసాయి భక్తులు బాబావారి నామస్మరణ ప్రత్యేక భజనలు కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్టు కార్యదర్శి ఎలిమేటిఈశ్వరయ్య, ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్‌శర్మ, సత్యసాయి యువత, బాలవికాస్, భజన మండలి, మహిళా మండలి, సేవాదళ్, సాయిభక్తులు, పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా స్లాట్‌బుక్ చేసుకోవాలి

తిమ్మాజిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్‌బుక్ చేసుకున్నా పత్తి అమ్ముకునేందుకు వెళ్లాలని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ సూచించారు. తేమ శాతాన్ని బట్టి పత్తికి మద్దతు ధర లభిసస్తుందని తెలిపారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి : ఎస్‌ఐ

తిమ్మాజిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లోను అదే విధంగా జడ్పీహెచ్ఎస్ సమీపంలోనూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

'ఉద్యోగుల తొలగింపును ఉపసంహరించుకోవాలి'

కోడేరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులు ఆటో బోల్తా పడిన ఘటనలో సమగ్ర శిక్షా ఉద్యోగులను తొలగించడం అన్యాయమని, ఆ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు పి.నాగేంద్ర కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ఆవరణలో సర్వ శిక్షాఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్సీలు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి విద్యార్థిని ఎంపిక

పెద్దకొత్తపల్లి నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని పి.గాయత్రి హ్యామర్‌త్రో విభాగంలో జిల్లాలో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ సెలక్షన్‌కు ఎంపికైంది. శుక్రవారం జింఖానా గ్రౌండ్స్‌లో జరగనున్న స్టేట్ మీట్‌లో పి.గాయత్రి పాల్గొనున్నదని కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు తెలిపారు. గాయత్రిని గురువారం ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కోచ్ బాలసుబ్రహ్మణ్యం, అధ్యాపకులు రమేష్, విజయ్, కుర్మన్న, రాములు, అల్తాఫ్, రవీందర్‌రెడ్డి, శివశం కర్,శివలీల, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

ఊర్కొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. గురువారం మండలంలోని నర్సంపల్లి, గుండ్లగుంటపల్లి గ్రామాల్లోని ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు. ఇంకా పనులు ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించాలని, ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న లబ్ధిదారులకు దశల వారీగా బిల్లులు అందజేస్తున్నామని తెలిపారు. ఎంపీవో లక్ష్మణ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు నస్రీన్, సాయిరూప ఉన్నారు.